epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 18 | సంచిక: 330 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 12 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# పార్లమెంట్‌లో అదే రభస

బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు.. ఉభయ సభలు వాయిదా

## అనుమానాల నివృత్తిపై భేటీకి ఈసీ సమ్మతి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

మిగతా 4 లో




## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

ఎంపీల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

ర్యాలీని అడ్డుకుని తరలించిన పోలీసులు

04

## రాహుల్ అరెస్ట్

మల్లికార్జున ఖర్గే, ప్రియాంక, పలువురు ఎంపీలు సైతం



## కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటు



02

# మన నినాదం.. నేషన్ ఫస్ట్

## మువ్వన్నెల జెండా ఓ ఉద్వేగం.. ఓ స్ఫూర్తి




- జాతీయ పతాకాన్ని రూపొందించింది తెలుగువారు కావడం గర్వకారణం
- మోదీ రూపంలో దేశానికి సమర్థ నాయకత్వం
- భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు... గుడ్ ఎకానమీ
- ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడాలి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ: కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరంగా అంటే కేవలం ఇంటిపై జెండా ఎగరేయడం కాదని, దేశభక్తిని పెంచే సంకల్పమన్నారు. సోమవారం నగరంలోని తుమ్మలపల్లి

మిగతా 5 లో

## సరకు రవాణాకు లాజిస్టిక్ కార్పోరేషన్ ఏర్పాటు

కార్పోరేషన్ ద్వారానే అన్ని మార్గాల సరకు రవాణ

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

05

## టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ

అవేర్ 2 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం



కేటీఆర్, హరీష్‌రావుతో మంతనాలు

కాళేశ్వరం, తదితర అంశాలపై చర్చ

బీజేపీలో విలీనం అంటూ వస్తున్న వార్తలపై ఆరా

03



## కాళేశ్వరంపై డీఎస్‌పి నివేదికే ముఖ్యం

- స్పీకర్ పరిధిలో ఎమ్మెల్యేల వ్యవహారం
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

02



## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టు ఊరట

ఎన్నికల కేసును కొట్టివేత

.. వివరాలు 2లో



## హైదరాబాద్‌లో మరోమారు వర్షం

సహాయక బృందాలు అప్రమత్తం

.. వివరాలు 3లో

# బ్యూరోక్రసీదే కీ రోల్

- ఇంటర్వ్యూకి క్వాలిఫై అయితే లక్ష ఆర్థిక సాయం.. ఢిల్లీలో వసతులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం కింద సివిల్స్-2025లో మె యిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభ యహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు.

మిగతా 2 లో





# సీఎంతో పీసీసీ చీఫ్ భేటీ

## బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

**హైదరాబాద్, ఆగస్టు 11:** సీఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 11:** తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

## ఆయన ఆరోగ్యంపై ఆందోళనగా ఉంది

## హోంమంత్రికి శివసేన ఎంపీ లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ చెప్పాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను శివసేన నేత సంజయ్ రౌత్ కోరారు. ఆయనతో సంప్రందించాలని చూసినా ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్ క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు సంజయ్ వెల్లడించారు. సుప్రీం కోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు తెలిపారు.



# బ్యూరోక్రసీదే కీ రోల్

మొదటి పేజీ తరువాయి

ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళు న్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణకి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

## ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు

## తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు

## ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ ప్రక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దీవాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దీవాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# లోక్‌సభ ముందకు కొత్త ఆదాయ పన్ను చట్టం

## ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,ఆగస్టు11:** కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు-2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ-ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ-సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

# కాళేశ్వరంపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

## మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

## స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**కరీంనగర్, ఆగస్టు 11:** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.



# ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం

- కేటీఆర్, హరీష్‌రావుతో మంతనాలు
- కాళేశ్వరం, తదితర అంశాలపై చర్చ
- బీజేపీలో విలీనం అంటూ వస్తున్న వార్తలపై ఆరా



**గజ్వేల్,ఆగస్ట్11 :** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు

- సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి
- కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచన



**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్-ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

- సహాయక బృందాలు అప్రమత్తం
- అలర్ట్‌గా ఉండాలని హెచ్చరిక
- ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన



**హైదరాబాద్,ఆగస్ట్11:** హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమిర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ. అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది. ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.





# తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

## రాహుల్‌కు కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు- చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు- చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు- చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు- చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

# మంత్రి కొండా సురేఖ ఇంటి ముట్టడి



**హనుమకొండ,ఆగస్ట్11:** హనుమకొండలోని రామ్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంత్రి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు వారిని అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# ఔటర్‌పై వాహనం ఢీకొని ముగ్గురు కార్మికుల మృతి



**హైదరాబాద్,ఆగస్ట్11 :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. ఔటర్‌పై పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. మృతులు ఒడిశాకు చెందిన నారాయ(28), చెక్‌మోహన్(24), జైరామ్(32)గా గుర్తించారు. గాజువాక నుంచి సెల్‌ఫోన్ టవర్ సామగ్రితో వాహనం షామీర్‌పేట్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# గొలుసు దొంగతనాల దొంగ అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్ట్ 11 :** మద్యం బెట్టింగ్‌లకు అలవాటు పడి గొలుసు దొంగతానలు చేస్తున్న లవరాజు దొంగను సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.7,70,000 విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ జావెద్ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా శంఖవరం మండలం జగ్గంపేటకు చెందిన కోరుప్రోలు లవరాజు(23) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పరిధి సూరారంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస అయ్యాడు. వీటన్నింటికీ తనకు వచ్చే జీతం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. రద్దీగా ఉన్న రైళ్లను ఎంపిక చేసుకుని మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించడం మొదలుపెట్టాడు. తద్వారా వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో పెట్టాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్‌ప్రెస్, ఆగస్టు 2న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బంగారు గొలుసులు చోరీ చేశాడు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడని డీఎస్పీ వెల్లడించారు.

## సంపాదకీయం



# ఎన్నికల సంస్కరణలే శరణ్యం!

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృథా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చినప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# పార్లమెంట్‌లో అదే రభస

- బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
- ఉభయ సభలు వాయిదా
- అనుమానాల నివృత్తిపై భేటీకి ఈసీ సమ్మతి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

### ఎంపీల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

### ర్యాలీని అడ్డుకుని తరలించిన పోలీసులు






**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపీలకు మరో కొత్త నివాస సముదాయం



### ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ. 1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# కాగ్ త్రైమాసిక నివేదిక

### ఆదాయం తగ్గడంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# రాహుల్ అరెస్ట్

**ఢిల్లీ, ఆగస్టు 11:** కూటమి ఎంపీలు పార్లమెంటు నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు తలపెట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకుదారి తీసింది. ఎంపీలు ఈసీ కార్యాలయం వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది ఈ క్రమంలో లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల చోరీ జరి గిందని ఆరోపిస్తూ ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు నుంచి ప్లకార్డు లు చేబూని ర్యాలీ ప్రారంభించారు. పార్లమెంటు స్ట్రీట్ లోనే విపక్ష ఎంపీలను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళన కారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తోపులాట కూడా జరిగింది. దీంతో సమాజ్ వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్, మరికొందరు ఎంపీలు బారికేడ్లను దూకి ఈసీ ఆఫీసు వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని పోలీసులు ని లువరించి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు ఈసీ చోర్ హై.. చోర్ హై అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో హిందీ, ఇంగ్లీష్ తో పాటు మరాఠీ, తమిళ్, బెంగాలీ భాషల్లో ప్లకార్డ్స్, పోస్టర్లు ప్రదర్శించారు. అక్కడ కాస్త గందరగోళం, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకొని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# మన నినాదం.. నేషన్ ఫస్ట్

మొదటి పేజీ తరువాయి

కళాక్షేత్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానని, కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా' అని అన్నారు. 'ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రం కాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీ గుళ్లకు గుండె చూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతు లచ్చన్న, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపై పుట్టడం మన అదృష్టం' అని అన్నారు. 'దేశ సమగ్రత విషయంలో భారత్ ఎవరికీ తలవంచదు. దేశ క్షేమం, భద్రత విషయంలో మనమంతా ఒకటే. కార్గిల్ యుద్ధం, పహల్గామ్ ఘటన జరిగినప్పుడు దేశ ప్రజానీకం ఒక్క తాటిపై నిలిచింది. నేడు ఉన్నది ధృఢమైన భారతదేశం. విశ్వగురువుగా అవతరిస్తున్న భారతదేశం. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి గట్టిగా బదులిచ్చాం. ఉగ్రవాదుల గుండెల్లో సైనికులు రైళ్లు పరుగెత్తించారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ చేస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'ప్రధాని మోదీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోదీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపీ నెంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనపై సుంకాలు వేయడం తాత్కాలికమే. మనది గుడ్ ఎకానమీ. మన భారతీయుల సేవలు ప్రపంచానికి చాలా అవసరం. తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు 1991లో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. 1995లో ఐటీ విప్లవం



వచ్చింది. దాన్ని మనం అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ కట్టాం. నేడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ తీసుకొస్తున్నాం. యువత ఎక్కువగా ఉండే దేశం మనది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళదాం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుక దుర్గేష్, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.విజయవాడ: కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరంగా అంటే కేవలం ఇంటిపై జెండా ఎగరేయడం కాదని, దేశభక్తిని పెంచే సంకల్పమన్నారు. సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానని, కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా' అని అన్నారు. 'ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రం కాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీ గుళ్లకు గుండె చూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతు లచ్చన్న, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపై పుట్టడం మన అదృష్టం' అని అన్నారు. 'దేశ సమగ్రత విషయంలో భారత్ ఎవరికీ తలవంచదు. దేశ క్షేమం, భద్రత విషయంలో మనమంతా ఒకటే. కార్గిల్ యుద్ధం, పహల్గామ్ ఘటన జరిగినప్పుడు దేశ ప్రజానీకం ఒక్క తాటిపై నిలిచింది. నేడు ఉన్నది ధృఢమైన భారతదేశం. విశ్వగురువుగా అవతరిస్తున్న భారతదేశం. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి గట్టిగా బదులిచ్చాం. ఉగ్రవాదుల గుండెల్లో సైనికులు రైళ్లు పరుగెత్తించారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ చేస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'ప్రధాని మోదీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోదీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపీ నెంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనపై సుంకాలు వేయడం తాత్కాలికమే. మనది గుడ్ ఎకానమీ. మన భారతీయుల సేవలు ప్రపంచానికి చాలా అవసరం. తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు 1991లో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. 1995లో ఐటీ విప్లవం వచ్చింది. దాన్ని మనం అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ కట్టాం. నేడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ తీసుకొస్తున్నాం. యువత ఎక్కువగా ఉండే దేశం మనది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళదాం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుక దుర్గేష్, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ పాల్గొన్నారు.

## టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

**అమరావతి :** టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించి అసాంఘిక కార్యకలాపాలను అణచివేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, జీరో మలేరియా లక్ష్యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. డ్రోన్ల సాయంతో హాట్ స్పాట్‌లను గుర్తించి, వెంటనే కంటామినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణతో రౌడీ షీటర్లలో భయాందోళన కలిగించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆర్టీజిఎస్‌ను సందర్శించి 'అవేర్ 2.0'ను ప్రారంభించారు. అవేర్ డాష్‌బోర్డ్ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించారు. అలాగే రియల్ టైమ్ స్క్రీన్‌పై వాహనాల ట్రాఫిక్ రద్దీని పరిశీలించి, తక్షణ చర్యలకు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీజిఎస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఎఐ సాంకేతికత ద్వారా గాలి నాణ్యతను మానిటర్ చేయాలని సూచించారు. ఈ మీటింగ్ లో అవేర్ డేటా అక్విజిషన్ ట్రాకర్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షపాతం పడే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి, స్థానిక సాగునీటి సంఘాలు, సంబంధిత ఇంజనీర్లను ముందస్తు చర్యలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర సమీక్షలో ప్రజా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, నేర నియంత్రణ వంటి అంశాలపై -టె-క్నాలజీ ఆధారిత పథకాలను సీఎం ముఖ్యంగా ప్రస్తావించారు.

## సరకు రవాణాకు లాజిస్టిక్ కార్పోరేషన్ ఏర్పాటు

**అమరావతి :** సరుకు రవాణాను ఒకే గొడుగు కిందకు తేవాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. దీంతో ఆర్థికకార్యకలాపాలుపెరుగతాయని భావిస్తున్నారు. ఏపీతో పాటు- పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. దీంతో కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధి, మారి-టైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు చర్చించారు.పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు- సీఎం తెలిపారు. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నేషనల్ హైవేలు, రైల్వేలకు నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని.. సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. మచిలీపట్నం, మూలపేట, చినగంజాం తదితర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు- ఎన్ని చోట్ల ఏర్పాటు- చేసేందుకు అనువుగా ఉన్నాయో చూడాలని సీఎం సూచించారు. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది కలగకూడదన్నారు. కం-టైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో కం-టైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం అన్నారు.

## తొలిసారిగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు

అమరావతి : జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలు తొలిసారిగా ప్రజాస్వామ్యం రుచి చూస్తున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. తొలిసారిగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయబోతున్నారని అన్నారు. సోమవారం అమరావతి లో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడతూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచు కున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.వైఎస్ జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు- అని చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నిక జరుగుతుండటం చూసి ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన పక్రియపై వైసీపీ నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధికి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. నెలలో 20 రోజులు బెంగుళూరులో ఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుసు? అని ఆమె ప్రశ్నించారు. జగన్ హయాంలో జరిగినట్లు- ఎక్కడైనా నామినేషన్లు ఎవరైనా లాక్కున్నారా?.. తిరుపతి ఉప ఎన్నికలో దొంగ ఓట్లు- చేర్చినట్లు- పులివెందుల జెడ్పీటీ-సీ ఉపఎన్నికలో ఎక్కడైనా చేర్చారా? అంటూ మంత్రి వంగలపూడి అనిత వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి ఆస్తి పంచకుండా కోర్టులో కేసు వేసిన వాడిని ఎలా నమ్మాలనే



ఆలోచనలో పులివెందుల ప్రజలు ఉన్నారంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె చరకలంటించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లోని ప్రజలు.. ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు- వేసేందుకు భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు. అయితే మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వైఎస్ సునీతకు కావాల్సిన సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఆమె తండ్రిని కిరాతకంగా సొంత మనుషులే చంపారన్న వైఎస్ సునీత బాధను అంతా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## జిల్లాల పేర్లు.. సరిహద్దుల మార్పు

• త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ • రెవెన్యూ మంత్రి అనగాని



**అమరావతి :** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.


## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు

**కడప :** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తిచేశారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయాల్లో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అధికారులు అందజేశారు. ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీపడుతున్నారు. పులివెందుల జడ్పీటీసీ స్థానం పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో 10,600 మంది.. ఒంటిమిట్ట పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో 24వేల మంది ఓటర్లు తమ ఓటు-హక్కు వినియోగించుకోనున్నారు. రెండు మండలాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు- చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దు, జిల్లా సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు- చేశారు. పులివెందులలో బందోబస్తును కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

**అమరావతి :** ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ పక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

## ఉచిత బస్సును కూడా తట్టుకోలేక పోతున్న వైకాపా



**అమరావతి :** అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. అయితే దీనిని వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

# మార్కుల మాయలో మసకబారుతున్న బాల్యం



- పోటీ పరీక్షలే పాఠశాలల విద్యా బోధన...
- ఆట పాటలకు దూరమవుతున్న పిల్లలు
- ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం

**బాన్సువాడ ( సమయం న్యూస్) :**ఈ రోజుల్లో తల్లిదండ్రుల దృష్టి, పాఠశాలల ధోరణి ఒకే లక్ష్యం చుట్టూ తిరుగుతోంది - ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లో సీటు దక్కించుకోవడం కోసం ఫౌండేషన్ కోర్సుల మోజుతో ఐదో, ఆరవ తరగతి నుంచే పిల్లలపై పుస్తకాల బరువుతో పాటు ఒత్తిడి పెరుగుతోంది.స్కూల్, కోచింగ్, హోమ్‌వర్క్ - ఈ చక్రంలో ఆట, పాట, సృజనాత్మకత పూర్తిగా కనుమరుగవుతున్నాయి.

### తల్లిదండ్రుల అంచనాల బరువు

"మా బిడ్డ ఐఐటీ లో చేరాలి", "డాక్టర్ అవ్వాలి" అనే ఆలోచనలతో తల్లిదండ్రులు చిన్న వయసులోనే పిల్లలపై వయసుకి మించిన విద్యా భారం మోపుతున్నారు. ర్యాంకులు, మార్కులు తెచ్చే ఒత్తిడి వల్ల పిల్లలు ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారు.తప్పిదాల భయంతో సృజనాత్మక ఆలోచనలు మాయం అవుతున్నాయి.పిల్లల భావోద్వేగ వికాసం ఆగిపోవడం, తల్లిదండ్రులతో దూరం పెరగడం కూడా ఈ ఒత్తిడికి ఫలితమే.

### ఆటలకు దూరం - ఆరోగ్యంపై ప్రభావం

రోజంతా పుస్తకాలు, స్క్రీన్లు పట్టుకోవడం వల్ల శారీరక చలనం తగ్గిపోతోంది.క్రీడలు, బాహ్య ఆటల లోపంతో మానసిక ఉల్లాసం తగ్గిపోతోంది.చిన్న వయసులోనే కళ్ల సమస్యలు, ఊబకాయం, ఒత్తిడి సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి.ఆటల ద్వారా కలిగే సామూహికత, ఓటమి-విజయాలను స్వీకరించే గుణం పిల్లల్లో నశిస్తోంది.




### ఉపాధ్యాయులు, పాఠశాలల బాధ్యత

పాఠశాలలు జీవన నైపుణ్యాలు, మానవ విలువలు, సృజనాత్మకత పెంపొందించే వాతావరణం కల్పించాలి.మార్కుల కంటే అభ్యాసం ఆనందం ముఖ్యం అని పిల్లలకు చెప్పాలి.ప్రతి విద్యార్థి ప్రతిభ వేరుగా ఉంటుందని గుర్తించాలి.తరగతి గదిలో ప్రేమ, గౌరవం, స్ఫూర్తి కలిగించే వాతావరణం ఉండాలి.

### తల్లిదండ్రుల ఆలోచనలో మార్పు - సమయానుగుణ అవసరం

పిల్లల భవిష్యత్తు కోసం అధిక పాఠ్యభారం మోపడం కంటే, ఆరోగ్యం, ఆనందం, మానసిక సమతౌల్యం ముఖ్యమని గుర్తించాలి.పోటీ పరీక్షలు జీవితంలోని ఒక భాగం మాత్రమే, అంతే గాని జీవితం అంతా కాదని అర్థం చేసుకోవాలి.పిల్లలు స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి సమయం ఇవ్వాలి.



### మానవత్వం మరిచిన యుగం - విలువలు పెంచాల్సిన సమయం వచ్చేసింది...

మన సమాజంలో ఒకప్పుడు "పిల్లలే భవిష్యత్తు" అన్న మాట జీవన విధానం. తల్లిదండ్రులు తమ అవసరాలను పక్కనబెట్టి, పిల్లలకు ఉత్తమ విద్య, మంచినడవడి, విలువలు అందించడమే లక్ష్యంగా ఉండేవారు.అయితే, ఈ మధ్యకాలంలో మారిన జీవన విధానం, స్వార్థం, ఆర్థిక పోటీ, సౌకర్యాల వేట - ఇవన్నీ తల్లిదండ్రులలోనూ, పిల్లలలోనూ కొత్త ఒత్తిళ్లను తెచ్చాయి.పాఠశాలలు నైతికత, మానవత్వం బోధించడంలో వెనుకబడి, మార్కుల కేంద్రాలుగా మారిపోతున్నాయి.పిల్లలు సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు దూసుకెళ్లినా, మనసులో మానవత్వపు విత్తనాలు నాటకపోతే, భవిష్యత్తు వెలవెలబోతుంది.తల్లిదండ్రులు కూడా పని ఒత్తిడులు, భౌతిక వేటలో ఇరుక్కుపోయి, పిల్లలతో హృదయపూర్వక సమయాన్ని కోల్పోతున్నారు.గాడ్జెట్ల పెరిగిన వాడకం, సంభాషణ తగ్గడం - తరం మధ్య విలువల విరసకు దారితీస్తోంది.

### మనం ఏం చేస్తే బాగుంటుంది???

పిల్లలతో ప్రతిరోజూ కనీసం అరగంట హృదయపూర్వకంగా మాట్లాడే అలవాటు తల్లిదండ్రులు పెంచుకోవాలి.పాఠశాలలు పుస్తకాలకే పరిమితం కాకుండా, విలువల బోధన, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.సమాజం మొత్తం "నా పిల్లలు - మన పిల్లలు" అన్న భావనతో ఆలోచిస్తేనే, మంచి తరం నిర్మాణం సాధ్యం.గాడ్జెట్ల వాడకం నియంత్రించి, బహిరంగ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు పిల్లలను ప్రోత్సహించాలి.

మానవత్వం, కరుణ, సహాయం, సహనం వంటి విలువలు చిన్న వయసులోనే బోధించాలి.పాఠశాలల్లో ప్రతి వారం ఒక "విలువల పాఠం" తప్పనిసరి చేయాలి.పిల్లలు తప్పు చేస్తే కఠిన శిక్ష కాకుండా, సరైన దారి చూపే విధానం అనుసరించాలి.తల్లిదండ్రులు తమ ప్రవర్తన ద్వారా పిల్లలకు ఆదర్శంగా ఉండాలి.సమాజంలోని పెద్దలు పిల్లల అభివృద్ధి కోసం మార్గదర్శకులుగా నిలవాలి.భవిష్యత్తు పటిష్టంగా ఉండాలంటే, వర్తమానంలో విలువల విత్తనాలు నాటాలి.

### సమతౌల్యం - ఇదే నిజమైన విజయం

పిల్లల వికాసానికి పఠనం - ఆట - విశ్రాంతి సమతౌల్యం తప్పనిసరి.ఆనందంగా, ఆరోగ్యంగా ఉన్న పిల్లలే రేపటి ఆత్మవిశ్వాసం గల పౌరులు అవుతారు.

"బాల్యం పుస్తకాల బరువులో మునిగిపోకుండా, కలల కాంతిలో వికసించాలి" - ఇదే సమాజానికి అవసరమైన నిజమైన ఫౌండేషన్.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






**శేరిలింగంపల్లి ఆగస్టు 11 సమయం న్యూస్. :** శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 15 కోట్ల 83 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు, ఇందులో భాగంగా వెంకట్ రెడ్డి కాలనీ, బృందావనం కాలనీ, పాపిరెడ్డి నగర్, సుదర్శన్ నగర్ కాలనీ, భాగ్య లక్ష్మి నగర్ ఫేస్-2, శిల్పా గార్డెన్స్, వెంకటేశ్వర కాలనీ, సెంట్రల్ పార్క్ ఫేస్ -2, కామ్లెట్ కాలనీ, శ్రీ మారుతీ నగర్, సీఎంసీ లేఔట్, ఇందిరానగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు కల్వర్ట్, బాక్స్ డ్రైన్, ఆర్ సీసీ బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సంయుక్తంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు,వార్డ్ మెంబర్ రాము, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సుదర్శన్ నగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ అఫ్జల్ తదితర కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లీదండ్రులు కనబడటం లేదని కూతురి ఫిర్యాదు



**శేరిలింగంపల్లి ఆగస్టు 11 సమయం న్యూస్. :** బ్రతుకుతెరువు కోసం భార్యాభర్తలు ఇద్దరు కలిసి గోపనపల్లి తండా లో నివాసం ఉండేవారని కూతురు లక్ష్మి సోమవారం మీడియాకు తెలిపింది, పెద్ద వేముల మండలానికి చెందిన ఇద్దరూ భార్యాభర్తలు గోపనపల్లి తండాలో ఉండేవారు. ఆరోగ్య పరిస్థితులు బాగా లేకపోవడంతో భర్త అంతయ్య (67), భార్య(63) కలది గత నెల క్రితం ఇంట్లో వాళ్లకు చెప్పకుండా తప్పించుకొని వెళ్లినట్లు సమాచారం, సొంతకు ఊరు పెద్ద వేముల, నివాసం ఉండేవారు అనుకోకుండా అంతా ఎక్కువ ఐబీపీ కావడంతో ఎక్కడ వెళ్లారో తెలియడం లేదని కూతురు లక్ష్మి వాపోయింది, గత నెల15వ తేదీన వీళ్ల తప్పిపోయినట్లుగా చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసును నమోదు చేశారు, వీళ్ల తప్పిపోయిన దిశలో సి సి ఫుటేజ్ ల ఆధారంగా పట్టుకోవచ్చని పోలీసులు నిర్ధారించారు, సీసీ ఫుటేజ్ లలో వారు కనబడిన నేటి వరకు పోలీసులు పట్టించుకోకవడంతో కూతురు లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. తల్లిదండ్రులు ఇద్దరు తప్పించుకోవడం బాధాకరంగా ఉందని మీడియా మిత్రులకు ముందు వాపోయింది. ఎవరికైనా తెలిస్తే ఈ నెంబర్కు ఫోన్ చేయాలని తెలిపింది 7993313310. ఫోన్ కు సంప్రదించాలని ఆమె కోరారు

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11 :( సమయం న్యూస్ ):** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని , తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని , ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు , ముజాహిద్,రంగ ప్రసాద్ ,భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్గాం(పీ)లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**నిజామాబాద్, ఆగస్టు 11( సమయం న్యూస్). :**మోపాల్ మండలం బోర్గాం(పీ) గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఆయుష్మాన్ భారత్ %-% హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), శాఖా గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సదివినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. కాగా, హెల్త్ సెంటర్ కు నూతన భవనం మంజూరైనందున, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకిరుకు గదులలో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి, సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని, పాఠకులకు అనువుగా ఉండేలా చూడాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. లైబ్రరీలో సమయ పాలన విధిగా పాటించాలని, అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికీ కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

## 22 లక్షల గంజాయి పట్టివేత




**భద్రాది కొత్తగూడెం, ఆగస్ట్ 11 : ( సమయం న్యూస్ ) :** ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలీస్తున్న 43 కేజీల గంజాయి ను ,కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి ని సోమవారం ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్ట గా గంజాయి పట్టు బడింది.గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫో ర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

## పిల్లల ఆరోగ్య రక్షణకు ఆల్బెండజోల్



**ముషీరాబాద్, ఆగస్టు 11:**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లల్లో నులిపురుగుల సమస్య నివారణకు, ఆహార జీర్ణక్రియ మెరుగుదలకు మరియు శారీరక వికాసానికి ఈ మాత్రలు ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. మనోజ్ రెడ్డి పిల్లలకు స్వయంగా నులిపురుగు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నులిపురు గులు పిల్లల ఆరోగ్యానికి ముప్పుగా మారతాయి. సమయానికి డివార్మింగ్ చేస్తే రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తగ్గుతాయి" అన్నారు.ఆసుపత్రి సిబ్బంది తల్లిదండ్రులు పిల్లలకు ఈ మాత్రలు తప్పక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు.



**రాయపోల్,ఆగస్టు10:** విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులు రాణించవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మహారాజ్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరిగి%శీ%దన్నారు.నులిపురుగుల నివారణ మాత్రలు 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.2948 మంది చిన్నారులకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నూలిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహారలోపం,రక్తహీనత ఉంటుందని అందుకే ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామన్నారు.పాఠశాలకు గైరాజరైన విద్యార్థులకు ఈనెల 18న నులిపురుగుల నివారణ మాత్రలు వేసి 100% లక్ష్యాన్ని అధిగమిచి ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆరేపల్లి లో ఉచిత వైద్య శిబిరం.

**రాయపోల్,ఆగస్టు11:** మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్,మేడ్చల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిభిరం మంగళవారం అరెపల్లీ గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందిఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు కూడా చూడబడును.మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఖమ్మంలో స్పెషల్ డ్రైవ్ - 65 కేసులు నమోదు

**ఖమ్మం , ఆగస్టు 11 : ( సమయం న్యూస్ ) :**ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి , ఖమ్మం నగరంలో 65 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో శని, ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 16 కార్లు, 10 ఆటోలు, 39 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గత వారం రోజుల్లో 32 సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 11:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణశాఖ కీలక హెచ్చరికలు

- ఆ రెండురోజులు ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు..!



**శేరిలింగంపల్లి ఆగస్టు 11 సమయం న్యూస్. :** తెలంగాణ వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. తాజాగా వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఉత్తర కోస్తాంధ్రను ఆనుకొని తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉందని పేర్కొంది. అలాగే, వాయువ బంగాళాఖాతాన్ని ఆనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బుధవారం వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని తెలిపింది.ఈ క్రమంలో రాగల ఐదురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వానలు పడుతాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని చెప్పింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, పెద్దపల్లి, భువనగిరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, హైదరాబాద్, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, నిజా మాబాద్, రంగా రెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికా రాబాద్, వనపర్తి, వరంగల్ జి ల్లాల్లో భారీ వర్షా లు కురిసే ఛాన్స్ ఉం దని చెప్పి ంది.గురువారం భూపాలపల్లి, మె దక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. అలాగే ఆదిలాబాద్, హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సూర్యాపేట, భువనగిరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని.. హైదరాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, యాద్రాది భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఖమ్మం జిల్లా పెద్దగోపటిలో 11.4, యాదాద్రి భువనగిరిలోని బీబీనగర్‌లో 9.8, బొమ్మలరామారంలో 9.1, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 9.1, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో 9.3 సెంటీమీటర్ల భారీ వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# నగరంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలి

**- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్**




హైదరాబాద్, ఆగస్ట్ 11,( సమయం న్యూస్). : రానున్న గణేష్ ఉత్సవాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా , శాంతియుత వాతావరణంలో జరిగేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సహకారం అందించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ తేదీన పూర్తి కానున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గత సంవత్సరం మాదిరి గానే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు జరిగేలా జీహెచ్ఎంసీ, పోలీస్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తుందని తెలిపారు.

ఇప్పటికే నగర పరిధిలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు రిపేర్ ఉంటే వాటిని కూడా చేపడతామని చెప్పారు. పోలీస్ శాఖ సూచన మేరకు నిమజ్జనం సజావుగా, వేగంగా పూర్తి చేసేందుకు గత సంవత్సరం కంటే ఎక్కువ క్రేన్ లు కూడా ఉపయోగిస్తామని చెప్పారు. గణేష్ ఉత్సవాల కు బడ్జెట్ ప్రాబ్లం లేదని, వివిధ పనుల నిమిత్తం గతం కంటే కూడా అధిక నిధులు కేటాయిస్తామని, లాజిస్టిక్స్ సమకూర్చుతామనీ కమిషనర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు తెలిపారు. వేడుక సజావుగా జరిగేందుకు జోనల్ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలను జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్ గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు.ప్రతి సంవత్సరం భాగ్యనగర్, ఇతర గణేష్ ఉత్సవ సమితి లు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పండుగ సజావుగా జరుపుకుంటున్నామని అని తెలిపారు.వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున గణేష్ పండా లు, మండపాల నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ , క్వాలిటీ వైరింగ్ తో సహా నాణ్యమైన లాజిస్టిక్ ఉపయోగించాలని చెప్పారు.ఊరేగింపు సమయంలో ప్రతిమల అధిక ఎత్తుతో ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు ముందే రూట్ మ్యాప్ , వాహనం హైట్ ఆధారంగా ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు. ప్రతి మండపం వద్ద కనీసం ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. పెద్ద మండపాల్లో ముగ్గురికి తగ్గకుండా వాలంటీర్ సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. పెద్ద మండపాలలో సందర్శనం కోసం వచ్చే మార్గాలను వేరు వేరు గా ఏర్పాటు చేయాలన్నారు. ఖైరతాబాద్, బాలాపూర్ సహా నగరంలోని అన్ని గణేష్ విగ్రహాల ఊరేగింపు సకాలంలో ప్రారంభం అయ్యేలా సహకరిస్తే నిమజ్జనం సజావుగా సాగుతుందని చెప్పారు.అంతకుముందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్,అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సుభద్ర, hmda జాయింట్ కమిషనర్ కోట శ్రీవాత్సవ CE రత్నాకర్, ఎలక్ట్రికల్ ce ప్రభాకర్, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, రవి కిరణ్, వెంకన్న, హేమంత్ సహదేవరావు, అపూర్వ చౌహాన్,HMDA, HMRL, TSRTC, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, HMS&SB, అగ్నిమాపక, నీటిపారుదల, పర్యాటకం, ఆరోగ్యం, కాలుష్య నియంత్రణ బోర్డు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు .

# పండుగ పేరుతో ఆర్టీసీ బాదుడు

- రూ 90. ఉంటే 140 వసూళ్లు..
- ఇదేమి టని ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటున్నారు.
- ప్రయాణికుల ఆవేదన..






**రాయపోల్, ఆగస్టు10.** :పండుగల పేరుతో ఆర్టీసీ ప్రయాణికుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటూ టిక్కెట్లు ఇస్తున్నట్లు ప్రయాణికులు వాపోయారు.సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన సాగర్ సోమవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు టికెట్ తీసుకోగా రూ.140 కండక్టర్ టికెట్టు ఇచ్చాడు. అయితే రూ. 90 రూపాయలు ఉండగా రూ. 140 తీసుకోవడం ఎంతవరకు సమంజసమని సాగర్ కండక్టర్ ను ప్రశ్నించారు. పండుగ స్పెషల్ బస్సులు నడుపుతున్నామని టికెట్ ధర అంతే ఉంటుందని కండక్టర్ తొ కొద్దిసేపు వాదించాడు.శనివారం పండుగ జరగగా సోమవారం కూడా ఆర్టీసీ బస్సులు అదనపు చార్జీలు వసూలు చేసి ప్రయాణికులను మరింత అసౌకర్యానికి గురి చేస్తున్నట్లు సాగర్ పేర్కొంటున్నాడు. మహిళలకు ఉచితంగా సౌకర్యం ఏర్పాటు చేయగా తమకు ఉన్న టికెట్ ధర కంటే అదనంగా స్పెషల్ బస్ పేరిట వసూలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్పు అంటే ఇదేనా.. ప్రయాణికుల వద్ద అందిన కాడికి అదనపు బస్సుల పేరుతో వసూలు చేయడం దారుణమని,ఈ విషయంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు చొరవ చూపి స్పెషల్ బస్సుల పేరిట అదనంగా టికెట్ ధర వసూలు చేయడాన్ని అదుపు చేయాలని ఆయన పేర్కొన్నారు. సామాన్యులు ఆర్టీసీ ప్రయాణం చేయడానికి జంకుతున్నారన్నారు.

# బీపీ మండల్ జయంతి ఉత్సవ కార్యక్రమంలోఎంబీసీ చైర్మన్ జేరిపెటి జైపాల్

**శేరిలింగంపల్లి ఆగష్టు 11సమయం న్యూస్.** :తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు జరిగాయి, మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతివారో త్సవాలు జరుపుకుంటున్న క్రమంలో సోమవారం లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్బి పి మండల్ చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతోపూలతో సత్కరించి గొప్పగా నివాళులర్పించారు. బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళులర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలందరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాలు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ. ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం. అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం.అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలన్నారు. ఉద్యమంతో అధికారం సాధించాలని అప్పుడే మన సమస్యలు తీరగలవని పేర్కొన్నారు .బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సాహయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరికి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది. బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తానని నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉందని కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగిందన్నారు. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ వరకు అన్ని విధాల బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు



# తహసిల్దార్ గారు మారైతులకు న్యాయం చేయండి

- రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కోలాన్ బాల్ రెడ్డి
- తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన జిన్నారం, జంగంపేట రైతులు, నాయకులు.
- 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతానని తహసిల్దార్ హామీ.



**పటాన్ చెరు(జిన్నారం), ఆగస్టు 11, సమయం న్యూస్**

తహసిల్దార్ గారు జిన్నారం, జంగంపేటలోని మారైతులకు న్యాయం జరిపించండి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కోలాన్ బాల్ రెడ్డి లు అన్నారు.మండల కేంద్రమైన జిన్నారంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు జిన్నారం, జంగంపేట రైతులకు తమ భూములపై న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలసి జిన్నారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకార్యక్రమం నిర్వహించారు. జంగంపేట, జిన్నారం గ్రామాల్లోని అసైన్ భూములను జిహెచ్ఎంసి, టీజీఐఐసీకి అప్పగించిన తర్వాత, సంబంధిత అధికారులు రైతులకు కేవలం 600 గజాల సర్టిఫికెట్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకుండా, భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.ధర్నా సమయంలో రైతులు తమ సమస్యలను వివరంగా వివరించి వినతిపత్రాన్ని తహసిల్దార్కి అందజేశారు. దీనిపై తహసిల్దార్ జిహెచ్ఎంసికి సంబంధించిన భూమి సమస్యను 15 రోజుల లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, కదీర్, కృష్ణ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రైతులు మల్లేష్, వెంకటేష్, విఠల్, యాదయ్య, నర్సిములు, శ్రీనివాస్, రాంచంధర్,దుర్గయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య, పోచయ్య, శ్రీనివాస్, దుర్గయ్యా, రమేష్, కృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలతో సమన్వయం చేసుకుంటు వాడ వాడలకు మౌలిక వసతుల కల్పన.



**శేరిలింగంపల్లి ఆగస్టు 11 సమయం న్యూస్.** :నియోజకవర్గం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నాం: పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీమౌలిక వసతులు కల్పన, కాలనీల, బస్తీలా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం : కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తిలలో ఏడు కోట్ల ఇరవై ఏడు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వరి నగర్, కొల్లా లగ్జారియా విల్లాస్ దగ్గర 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, బాబాయ్ హొటల్ వెనుక రోడ్డులో 45 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ లో 70 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ సంతోష్ దాబా వెనుక వీధిలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ పార్క్ అవెన్యూ దగ్గర 40 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, హనీఫ్ కాలనీలో 65 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు 9, 10, 11 వ వీధులలో 80 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ బీ బ్లాకు 40 ఫీట్ల రోడ్డులో 72 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, సిద్దక్ నగర్ గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా 30 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, గచ్చిబౌలి ఏంపిపి స్కూల్ భవన నిర్మాణం కొరకు 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతోనూ, సాయి నగర్ దర్గాలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, మాదాపూర్ దుర్గం చెర్వు దగ్గరలో ఎన్సీసీ బిల్డింగ్ పక్కన 35 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు గౌరవ పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, కరీం లాలా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, యన్ రూప రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి యాదవ్, మంగళరావు తిరుపతి పటేల్, మధు ముదిరాజ్, అజయ్ సింగ్, వివి రావు, బ్రహ్మయ్య, రమణ, చలపతి రావు, దీపక్ కచ్చావా, ప్రసాద్ రావు, విజయ్ శర్మ, బసవ శంకర్ కాట్రగడ్డ, ప్రశాంత్, అబ్దుల్ వసీం, అక్షయ్ అభి, సమద్, జాఫర్, ముక్తార్, తోట సురేష్, సయ్యద్ నవీద్, షేక్ హిమమ్, సయ్యద్ ఉస్మాన్, జలీల్, రవీందర్ రెడ్డి, డా. రమేష్, గొల్లెం యాదగిరి, గిరి గౌడ్, అబేద్ అలీ, వెంకటేష్, శ్యామల, మంగమ్మ, పార్థు, వెంకట్ రెడ్డి, సత్యం గౌడ్, సత్తిబాబు, ప్రభాకర్, డా. సుదర్శన్, నాయుడు, రాజశేఖర్, శ్రీకాంత్, బుడుగు తిరుపతి రెడ్డి, బసవరాజు, నందు, సాగర్ చౌదరి, లడ్డు, విజయ్, గణపతి, బీ. మణెమ్మ, విజయ్ కుమార్, దిలీప్, ఆనంద్ చౌదరి, సరోజ రెడ్డి, యాదయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయాన్ని సందర్శించినఎమ్మెల్యే

**దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, ఆగస్టు 11, సమయం న్యూస్** :శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని దర్శించుకుని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ మాజీ ధర్మకర్తలు, ఈఓ లావణ్యతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకన్న, రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# రేపు న్యాక్ లో 11గంటలకు హ్యామ్ రోడ్ల పై కీలక సమావేశం

**మంత్రి కోమటి రెడ్డి అధ్యక్షతన సమావేశం.. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి,**

**హాజరుకానున్న మంత్రి సీతక్కసిఎస్ రామకృష్ణ రావు..**

**హైదరాబాద్ ఆగస్టు11( సమయం న్యూస్).**:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రేపు(మంగళవారం) హ్యామ్ విధానంలో చేపట్టనున్న రోడ్లకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం జరగనుంది.ఉదయం 11 గంటలకు << లో జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్,ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,ఆర్ అండ్ బి అధికారులు,బ్యాంకర్లు,కాంట్రాక్టర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు.ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్ల కు త్వరలోనే టెండర్ ప్రక్రియ మొదలు పెట్టేందుకు రేపటి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. ఆర్ అండ్ బి పరిధిలో ఇప్పటికే 17 ప్యాకేజీలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారనీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# పటాన్ చెరు డివిజన్‌లో అన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలి

**డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక రివ్యూ**

**పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**




**పటాన్ చెరు, ఆగస్టు 11, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ లోని అన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో పరిశుద్ధ పనుల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 113 వ డివిజన్ పటాన్ చెరులోని ప్రతి కాలనీలో పారిశుద్ధ్య పనులు కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ఆగస్టు 15 న జరిగే స్వాతంత్ర వేడుకలు, 16వ తేదీన జరగబోయే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా డివిజన్ పరిధిలోని ఆలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య బరువు నిర్వహించాలని రామ్కీ బృందం వారికి పారిశుద్ధ కార్మికులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎంఓహెచ్ డాక్టర్ విజయ్, సానిటరీ సూపర్వైజర్ పవన్, ఆంజనేయులు, స్వామి, భాస్కర్ రెడ్డి, రాంకీ బృందం యాదయ్య, సాయికుమార్, హేమ, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కే హేమావతి .

**సిద్దిపేట ఆగస్టు11( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ కే హైమావతి సోమవారం కొండపాక మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంవి బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ఆరోగ్య పరిరక్షణకు అందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అందులో భాగంగా ఆహారం తీసుకునే ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, పండ్లను కూరగాయలను శుభ్రంగా కడుక్కొని తినాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, ఇవి తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని,ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈరోజు తీసుకోని వారికి మళ్లీ వైద్య సిబ్బంది ఆగస్టు 18 వ తారీఖున వేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని, ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి పిల్లలందరూ టాబ్లెట్లు వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆల్బెండజల్ పిల్లలకు వరుస సంఖ్యలో స్వయంగా వేయడం జరిగింది. డిఎంహెచ్ఓ ధనరాజ్ మాట్లాడుతూ టాబ్లెట్ వేసుకోవడం ద్వారా రక్తహీనత, కడుపులో నొప్పి, పోషకార సమస్యలు , ఏకాగ్రత మొదలగు ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో DMHO డాక్టర్ ధనరాజ్, DEO శ్రీనివాస్ రెడ్డి, Dy.DMHO లు డాక్టర్ ఆనంద్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రేవతి, డాక్టర్ నారాయణ, వైద్య అధికారి శ్రీధర్, MEO శ్రీనివాస్ రెడ్డి, CHO రవీందర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు మరియు DEMO నవీన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన తో ధీమా




**రాయపోల్, ఆగస్టు 10 :** పేద, మధ్యతరగతి ప్రజలు ప్రమాదాల బారిన పడితే వారిని ఆదుకునేందుకు కేంద్రం 2015లో ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన నూ ప్రవేశపెట్టి అండగా నిలుస్తుంది.పోస్ట్ ఆఫీస్, బ్యాంకుల్లోనూ అమలు చేస్తున్న ఈ పథకం పై ప్రజలకు సరైన అవగాహన లేక వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది.

**నామమాత్రపు ప్రీమియంతో.**

ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన (పీఎం ఎస్బివై )కు నామమాత్రపు ప్రీమియంతో భీమా పొందవచ్చు. ఒక వ్యక్తి మరణిస్తే నామినీకి పరిహారం అందించేందుకు ప్రవేశపెట్టిన పథకంఇది. కేవలం రూ. 20 ప్రీమియంతో పథకంలో చేరిన వ్యక్తులకు వారు ప్రమాదవశాత్తు మరణిస్తే నామినీకి రూ. 12 లక్షలు బీమా మొత్తాన్ని అందిస్తారు.ఆదాయపు పన్ను

**చట్టంలోని సెక్షన్ 80సి, సెక్షన్ 10 కింద మినహాయింపులు ఉంటాయి.**

10 ఏళ్ల నుండి 70 ఏళ్ల వరకు ప్రధానమంత్రి బీమా యోజన కింద కొన్ని నియమాలు ఉన్నాయి. 10 ఏళ్లలోపు నుండి 70 ఏళ్ల వయసు లోపు ఉన్న వారందరూ ఈ పథకంలో చేరవచ్చు.సాధారణంగా వ్యక్తిగత ఖాతా కలిగిన వారంతా ఈ పథకానికి అర్హులు.అనేక బ్యాంకులు,పోస్ట్ఆఫీస్ల లో అధిక ఖాతాలున్నాప్పటికి ఒక ఖాతా దారనే అందులో చేరారు. నేరుగా లేక ఇంటర్నెట్ బ్యాంకింగ్ సదుపాయం ద్వారా కూడా ప్రీమియం చెల్లించి ఈ పథకంలో చేరవచ్చు.

**ప్రధానమంత్రి సురక్ష భీమా యోజనకు అర్హతలు.**

భారతీయ పౌరుడై ఉండాలి. బ్యాంకు,పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్ ఖాతాను కలిగి ఉండాలి.ఆ ఖాతా ఆధార్ కార్డుతో అనుసంధానమై ఉండాలి. ఆటో రెన్యువల్ పద్ధతి ద్వారా ఈ స్కీంకు సేవింగ్ ఖాతా నుంచి రూ.20 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది.

క్లెయిమ్ ఇలా ఏదైనా సంఘటన జరిగిన ఈ పథకం అమలుకు కొన్ని పద్ధతులు అనుసరించాలి.సంబంధిత పారాన్ని నింపి బ్యాంకులో ఇవ్వాలి. బీమా పరిహారం మొత్తం పాలసీకి లింకు చేసిన బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి మే 31 వరకు ఏడాది పాటు పాలసీ చెల్లుబాటులో ఉంటుంది. సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి మృతుడికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాఫీ కావలసి ఉంటుంది.


# ఆ రెండ్రోజులు అస్సలు బయటకు రాకండి. తెలంగాణపై వరుణుడి విశ్వరూపం!

### దయచేసి బయటికి వెళ్ళకండి.

### నీ వాహనాలు ఇంటికి రావు..

**శేరిలింగంపల్లి ఆగస్టు 11 సమయం న్యూస్. :** ఏ పీ. తెలంగాణ రాష్ట్రాలలో సముద్ర తీరానికి సమీపంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 13 నాటికి అల్పపీడనం ఏర్పడనుందని ఐఎండీ ప్రకటించింది. ఈ అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఇదే విషయంపై తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ స్పందిస్తూ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం రాసుకొచ్చారు.ముఖ్యంగా వర్షం పడితే హైదరాబాద్ నగరంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడుతుంది కాబట్టి, ఆగస్టు 13, 14 తేదీల్లో హైదరాబాద్ నగరంలోని పలు కంపెనీల ఉద్యోగులు పనివేళ్లతో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆదే విధంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండే ఏరియాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు.ఇక





వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. ఆగస్టు 13వ తేదీన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదే సమయంలో హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక ఆగస్టు 14న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# శ్రీ రామ్ నగర్ కమ్యూనిటీ హాల్ ఘనంగా ప్రారంభం

**మన్సూరాబాద్,ఆగస్టు 11 (సమయం న్యూస్) :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ రామ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన్సూరాబాద్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సాధ్యమైనంత వేగంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా, వివిధ కాలనీలలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పూర్తి కావస్తోందని, అదనపు అంతస్తుల నిర్మాణం కోసం కాలనీ వాసుల అభ్యర్థనలను కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లల కోసం క్రీడా ప్రాంగణాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, రుద్ర యాదగిరి, నర్రి వెంకన్న, సంతోష్, కాంచర్ల రాకేష్ రెడ్డి, ఉండ్రాతి రవి, సతీష్, త్రిలోక్ గౌడ్, శివశంకర్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కాలనీ వాసుల సమిష్టి కృషి మరియు నాయకత్వం యొక్క అభివృద్ధి పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.





# నులిపురుగుల నిర్మూలన దిశగా సమిష్టిగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల.ఆగస్టు 11 ( సమయం న్యూస్ :** నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసుగల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు

**బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను డిమాండ్ పెంపు**

**బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్**




**పటాన్ చెరు(జిన్నారం), ఆగస్టు 11, సమయం న్యూస్ :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను డిమాండ్ ను ఘననీయంగా పెంచినట్లు మున్సిపల్ కమిషనర్ బి కిషన్ తెలిపారు సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళికా కార్యక్రమం మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచే కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఆస్తిపన్ను రివిజన్ కానీ 696 అసెస్మెంట్ ల వివరాలు సిడిఎంఏ కార్యాలయం నుండి సేకరించి, ఆయా వార్డు ఆఫీసర్లకు అప్పగించడం జరిగింది. ఆరు భవన్ సర్వే టీంలను ఏర్పాటు చేసి అట్టి టీంల ద్వారా జూన్ రెండవ తేదీ నుండి నేటి వరకు 696 అసెస్మెంట్లకు గాను 476 అసెస్మెంట్లకు ఆస్తిపన్ను రివిజన్ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు మిగిలి ఉన్న 220 అసెస్మెంట్ లకు వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పూర్తయ్యేలోగా ఆస్తిపన్ను రివిజన్ పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు 2023-24 లో 10.55 కోట్ల ఆస్తిపన్ను డిమాండ్ ఉండగా,2024 - 25 ఆర్థిక సంవత్సరానికి 11.59 కోట్లు డిమాండ్ పెంచడం జరిగింది.:2025- 26 ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు 12. 05 కోట్ల వరకు ఆస్తిపన్ను డిమాండ్ పెంచామని ఆయన తెలిపారు.

# నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.





**మహబూబ్ నగర్ ఆగస్టు11( సమయం న్యూస్).:** సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు వృద్ధ సంఘాలు దివ్యాంగుల సంఘాలు మరియు కిశోర బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని. గ్రామాల్లోని పేద వారిని సంఘంలో చేర్పించాలని, 60 సంవత్సరాలపై పడిన వారు, దివ్యాంగులు, కిశోర బాలికలను గుర్తించి అందరూ సంఘాలలో చేరేలా వారిని ప్రోత్సహించాలని. వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించాలని, బ్యాంకు లింకేజీ చేయాలని. బ్యాంకు ఖాతా తెరవడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత ఏపీఎం లను సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. బ్యాంకు లింకేజ్ వంటివి పూర్తి చేయడంలో జిల్లా వెనకపడకుండ సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని. ఈ నెల ఆఖరి నాటికి సంఘాలలో చేరేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నరసింహులు, అదనపు డి.ఆర్.డి.ఓ శారద, ఏపీఎం లు, డిపిఎం లు, సీసీ లు, ఓపీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్లపై ప్రయాణమేలా ?

- కొడకంచి,మాదారం రోడ్ల దుస్థితి





**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు11, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని కొడకంచి నుంచి మందారం వరకు, మాదారం నుండి మెడికల్ డివైస్ పార్క్ కు వెళ్లే రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. జిన్నారం కొడకంచి మీదుగా పటాన్ చెరు వెళ్లాల్సిన వాహనదారులు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. 10 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు భారీ వాహనాల తాకిడికి పూర్తిగా అధ్వాన్నంగా మారింది. ప్రస్తుత ప్రభుత్వంలో రోడ్ల పరిస్థితి మరి అధ్వానంగా మారిందని స్థానికులు అంటున్నారు. మాదారం గ్రామానికి అతి సమీపంలో గల మెడికల్ డివైస్ పార్క్ లోని వివిధ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు వందల సంఖ్యలో మాదారం గ్రామంలో నివాసం ఉంటున్నారు. వీరి రాకపోకలకు ఈ రోడ్డుని ఉపయోగిస్తూ ఉంటారు. ఒకటి నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కంపెనీలకు వెళ్లాలంటే సుమారు 40 నిమిషాల సమయం పడుతుందని కార్మికులు వాపుతున్నారు. రాత్రి సమయాలలో డ్యూటీ ముగించుకొని ఇంటికి రావడానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సిన పరిస్థితి ఉందని కార్మికులు అంటున్నారు. ప్రభుత్వాలు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని, గ్రామ ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారు.

# బాన్సువాడలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం







**బాన్సువాడ,(సమయం న్యూస్) ఆగస్టు 11:** పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బాన్సువాడ మున్సిపల్ సిబ్బంది రాత్రి వేళల్లో విస్తృత స్థాయిలో ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు ప్రత్యేక యంత్రాల సహాయంతో దోమల మందు పొగ వదిలే ఫాగింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు పర్యవేక్షించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణలో భాగంగా ఫాగింగ్ అత్యవసరమని ఆయన అన్నారు. ఈ చర్యలను శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనలతో అమలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నిల్వ నీరు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో పట్టణంలోని మిగతా కాలనీలలో కూడా ఫాగింగ్ కార్యక్రమం కొనసాగుతుందని కమిషనర్ హామీ ఇచ్చారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .
- వాగులు పొంగిపొర్లుతున్నాయి
- అటువైపు ప్రజలు వెళ్లకుండా చూడాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలను ఖాళీ చేయించాలి
- భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**సంగారెడ్డి ఆగస్టు11( సమయం న్యూస్). :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ప్రావిణ్య జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మున్సిపల్, పోలీసు ,వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు జిల్లాలోని వాగులు వంకలు చెరువులో కుంటలు పొంగిపొర్లుతున్నాయని అటువైపుగా ప్రజలు వెళ్లకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువుల నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కట్టలు, తూములు తెగే అవకాశాలున్న ప్రాంతాల్లో ముందస్తు గా బారికేట్లు ఏర్పాటుచేయాలని నీటిపారుదల శాఖకు ఆదేశాలు జారీ చేశారు. కాలువలు, చెరువుల్లో పిల్లలు, పెద్దలు ఈతకు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట ఇసుక బస్తాలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు .

విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రజలు దగ్గరగా వెళ్లకుండా చర్యలు చేపట్టాలని, వర్షాల సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు పశువులు దగ్గరగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖఅధికారులను ఆదేశించారు . భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని. భారీ వర్షాల కారణంగా అంటూ వ్యాధుల ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు అన్ని మండల కేంద్రాలలో మున్సిపల్ కేంద్రాలలో స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని మంజీర పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కేజీవీల్స్ తో రోడ్ల పైకి వస్తే సిజ్ చేస్తాం



సిఐ వెంకట్ రెడ్డి

**కంగ్టి,11ఆగస్టు(సమయం న్యూస్):** ట్రాక్టర్ డ్రైవర్లు కేజీవీల్స్ తో రోడ్ల పైకి వస్తే సిజ్ చేసి జైల్ పంపిస్తామని కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం సిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ......కంగ్టి సర్కిల్ పరిధిలో ట్రాక్టర్ డ్రైవర్లులకు ట్రాక్టర్ యజమానులకు పోలీసువారి హెచ్చరిక బిటి రోడ్డు పైన కేజీవిల్స్ తో వస్తే బండి సిజ్ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు. కేజీవిల్స్ తో రోడ్డు పైకి వస్తే రోడ్డు దెబ్బతి తొందరగా గుంతలుగా మారి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతున్నాయని అన్నారు. లక్షల ప్రజాధనంతో వేసిన రోడ్డు కాపాడుకోవడం అందరి బాధ్యతని అన్నారు. ఈ విషయంలో ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు సహకరించాలని సూచించారు. కేజీవీల్స్ తో ట్రాక్టర్ రోడ్డుపైకి వచ్చినప్పుడు పట్టిలు వేసుకొని నడపాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అలాగే నడిపిస్తే ట్రాక్టర్ పై కేసు నమోదు చేస్తామని అన్నారు.

# నగరంలో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్





**హైదరాబాద్, ఆగస్టు 11( సమయం న్యూస్).** నగరంలో వర్షాకాలం కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతలు, క్యాచ్‌పిట్స్, సెంట్రల్ మీడియన్ల మరమ్మతు పనులు జీహెచ్ఎంసీ ముమ్మరంగా చేపట్టింది. సోమవారం నిర్వహించిన రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో వివిధ జోన్లలో మొత్తం 247 బీటీ/సీసీ రోడ్డు గుంతలు పూడ్చడం, 11 క్యాచ్‌పిట్స్ మరమ్మతు చేయడం, 7 క్యాచ్‌పిట్ కవర్ రీప్లేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయి.

జోన్ల వారీ వివరాలు: ఎల్.బి.నగర్ జోన్ లో 4 గుంతలు పూడ్చడం, 8 క్యాచ్‌పిట్స్ మరమ్మతు, 7 క్యాచ్‌పిట్ కవర్ రీప్లేస్‌మెంట్ చేయడం జరిగింది. చార్మినార్ జోన్ లో 134 గుంతలు పూడ్చడంజరిగింది. ఖైరతాబాద్ జోన్ లో 40 గుంతలు పూడ్చడంజరిగింది. శేరిలింగంపల్లి జోన్ లో 35హోతలు పూడ్చడం జరిగింది. కూకట్‌పల్లి జోన్ లో 26 గుంతలు పూడ్చడం జరిగింది. సికింద్రాబాద్ జోన్ లో 8 గుంతలు పూడ్చడంతో పాటు 3 ఇతర మరమ్మతులు. కాగా, ఇప్పటివరకు మొత్తం 11,741 గుంతలు గుర్తించగా, వాటిలో 8,583 గుంతలు పూడ్చబడ్డాయి. ఈ రోజు మరో 247 గుంతలు పూడ్చడం జరిగింది. ఈ మేరకు ఇప్పటివరకు 8,830 గుంతల మరమ్మతు పూర్తయింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారు మాట్లాడుతూ, "వర్షాకాలంలో రోడ్లపై గుంతలు, క్యాచ్‌పిట్స్ కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది వేగవంతంగా పనులు చేస్తున్నారు. ప్రజలు సమస్యలను 'మై జీహెచ్ఎంసీ యాప్' ద్వారా లేదా వార్డు సిబ్బందికి తెలియజేయగలరు" అన్నారు.

# ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామీకం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్

భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుల్కూరి నరసింహారెడ్డి



పటాన్ చెరు,ఆగస్టు11, సమయం న్యూస్

దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని గొంతెత్తిన పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం ప్రజా స్వామికమని, భవన ఇతర నిర్మాణ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ పటాన్ చెరు తహసిల్దార్ కి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడానికి అనేకమైన అక్రమాలకు పాల్పడిందని ఆయన అన్నారు. కర్ణాటకలోని మహాదేవపుర పార్లమెంట్ పరిధిలో లక్ష దొంగ ఓట్లు చేర్పించుకొని బిజెపి అభ్యర్థి గెలుపొందించడానికి బిజెపి పూనుకున్నదని, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గత మూడు రోజుల కిందట తగిన ఆధారాలతో చూపించినప్పటికీ కేంద్ర ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని తప్పుపడుతూ ఢిల్లీలో ఎన్నికల కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి మతిన్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, రతన్ సింగ్, రాజు, శ్రీనివాస్, అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ 2025కు భారత్ ఆతిథ్యం




భారత మహిళల జట్టుకు తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ గెలిచేందుకు సువర్ణావకాశం లభించింది. మహిళల వన్డే క్రికెట్ వరల్డ్ కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. సొంత గడ్డపై జరగనున్న ఈ టోర్నమెంట్‌లో తొలిసారి ఐసీసీ టైటిల్ సాధించాలని భారత మహిళా క్రికెట్ జట్టు కలలు కంటోంది. ఈ సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అభిమానులకు ఒక మెసేజ్ ఇచ్చారు. ఈసారి కప్ కచ్చితంగా కొడతామని దేశప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఆ కలను నిజం చేస్తామని ఆమె చెప్పారు. మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించి 50 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభోత్సవంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడారు. "సొంత ప్రేక్షకుల ముందు ఆడడం ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. ఈసారి మా జట్టు కప్ గెలవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుంది. భారత అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆ కలను నిజం చేస్తాం" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హర్మన్‌ప్రీత్ కౌర్, మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన స్ఫూర్తి అని చెప్పారు. "వరల్డ్ కప్ టోర్నమెంట్‌లు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి సందర్భాల్లో మన దేశం పేరు నిలబెట్టడానికి నేను ప్రయత్నిస్తాను. నేను యువరాజ్ సింగ్‌ను చూసి ఇన్ స్పైర్ అయ్యాను" అని ఆమె అన్నారు. వరల్డ్ కప్‌కు ముందు భారత్, ఆస్ట్రేలియాతో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ వరల్డ్ కప్‌కు ఒక మంచి సన్నాహంగా అభివర్ణించారు. "ఆస్ట్రేలియాతో ఆడటం ఎప్పుడూ ఒక పెద్ద సవాలే. ఈ సిరీస్ మా సన్నాహాలు ఎంతవరకు ఉన్నాయో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

మేము చాలా గట్టిగా ప్రాక్టీస్ చేశాం, మా మంచి ప్రదర్శన దాని ఫలితమే" అని ఆమె పేర్కొన్నారు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టోర్నమెంట్ తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న భారత్, శ్రీలంక మధ్య జరగనుంది.

## రిస్క్ తీసుకుని రజనీ సినిమా చూశాను

*ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్*



తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొత్త సినిమా 'కూలి' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. చెన్నైతో సహా పలు నగరాల్లో మొదటి రోజు టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తమిళనాడులో తెల్లవారుజామున ప్రదర్శనలపై నిషేధం ఉన్నందున చాలా మంది అభిమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి సినిమా చూడాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాను తెరకెక్కించడంతో అభిమానుల మధ్య భారీ అంచనాలు నెలకొన్నాయి.సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అభిమానులు అన్ని వర్గాల నుంచి ఉన్నారు. చాలా మంది బాలీవుడ్ స్టార్లు కూడా రజనీకాంత్‌కు అభిమానులే. ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకాంత్‌కు వీరాభిమాని కావడం గమనార్హం. కేరళలో పుట్టి పెరిగిన సంజు శాంసన్ ఎల్లప్పుడూ రజనీ సినిమాలు, పాటలు చూడటానికి ఇష్టపడతాడు. రజనీకాంత్ డైలాగ్‌లను ఒక్కటి కూడా వదలకుండా కంఠస్థం చెప్పే అలవాటు కూడా సంజు శాంసన్‌కు ఉంది.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంజు శాంసన్ తన అభిమానం గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు.క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు. ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, మరుసటి రోజు తనకు ఒక ముఖ్యమైన మ్యాచ్ ఉన్నప్పటికీ, రజనీకాంత్ సినిమా విడుదలైనందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు. డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి, టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు. "నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి" అని సంజు శాంసన్ అన్నాడు. "నేను పెద్ద రజనీ అభిమానిని. ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను. ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం. మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది. కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను. డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీ సినిమా ఆడుతుందో లేదో తెలుసుకుని, టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో" అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ ఫోకస్!

భారత్‌లోని అత్యంత ప్రతిభావంతులైన యువ బ్యాటర్లలో ఒకడైన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ఈ 14 ఏళ్ల యువ సంచలనం ఇప్పటికే తన ప్రతిభతో క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాడు. ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజస్థాన్ రాయల్స్‌తో ప్రత్యేక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి నేరుగా నేషనల్ క్రికెట్ అకాడమీ కి వెళ్లిన వైభవ్ సూర్యవంశీ కోసం ఒక ప్రత్యేక శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించారు. దీనిలో ముఖ్యంగా టెక్నికల్ డ్రిల్స్, మ్యాచ్ పరిస్థితులపై దృష్టి సారించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ఆస్ట్రేలియా పర్యటన కోసం కాదని.. భవిష్యత్తు కోసమని చెప్పారు. భారత క్రికెట్ భవిష్యత్ కోసం బీసీసీఐ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమయని తెలిపారు. "సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అవుతున్నందున వారి స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాళ్లను సిద్ధం చేయాలి. ఈ శిక్షణ ఆ ప్రక్రియలో భాగమే. మేము ఒక్కొక్కరిని ఎంపిక చేసి, అంతర్జాతీయ క్రికెట్‌కు అవసరమైన అన్ని నైపుణ్యాలలో వారిని నిష్ణాతులను చేస్తాం." అని మనీష్ ఓఝా వివరించారు."వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడే బ్యాటింగ్ శైలి టీ20, వన్డే క్రికెట్లలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఐపీఎల్, అండర్-19, విజయ్ హజారే టోర్నమెంట్లలో ఈ ప్రతిభను చూశాం. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో వైభవ్ ప్రదర్శనలో స్థిరత్వం ఇంకా పెరగాలి" అని మనీష్ ఓఝా అభిప్రాయపడ్డారు. "వైభవ్ బలహీనత ఏంటంటే, తెల్ల బంతి క్రికెట్‌తో పోలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన స్థాయి తగ్గుతుంది. మా లక్ష్యం ఆ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే. అతను 10 ఇన్నింగ్స్‌లు ఆడితే, కనీసం 7-8 ఇన్నింగ్స్‌లు ప్రభావవంతంగా ఉండాలి" అని మనీష్ ఓఝా అన్నారు.ఈ శిక్షణలో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌తో పాటు అతని ఫిట్‌నెస్, ఫీల్డింగ్, ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంకా టీనేజ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ ఒక కీలక దశలో ఉన్నాడు. సహజమైన టాలెంట్ ఇప్పటికే వైభవ్ సూర్యవంశీని నిలబెడుతోంది. కానీ పూర్తి స్థాయి అంతర్జాతీయ ఆటగాడికి ఎదగడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. బెంగళూరులోని ఈ శిక్షణ శిబిరం దాదాపు ఒక వారం పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత వైభవ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తాడు.





## ఐపీఎల్ 2026లో ఆడే విషయంపై ధోనీ కామెంట్స్

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమై ఐదేళ్లైనా సరే అతడి క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ అతడిని మైదానంలో చూడాలనేది అభిమానుల కోరిక. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు టైటిల్స్? అందించిన ధోనీ ఇప్పుడు కేవలం ఐపీఎల్?లో రెండు నెలలు మాత్రమే ఆడుతున్నాడు. గత రెండేళ్ల నుంచి ఇదే చివరి సీజన్ అంటూ వార్తలు వచ్చినా వాటిని కాదని బరిలోకి దిగడం చూశాం. ఐపీఎల్ 2026 సీజన్?కు ఇంకా చాలా సమయం ఉంది. అయినా ధోనీ ఏ కార్యక్రమంలో పాల్గొన్న 'మీరు ఆడాలి' అని విజ్ఞప్తులు వస్తున్నాయి. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీకి మళ్లీ క్రికెట్ ఆడాలని కోరారు. దానికి అతడు ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. "నేను ఆడతానో లేదో తెలీదు. దానికి ఇంకా సమయం ఉంది. సరైన నిర్ణయం తీసుకోవడానికి డిసెంబర్ చివరి వరకూ ఎదురుచూస్తా. కాబట్టి నిర్ణయం ఇప్పుడే చెప్పడం సరియైంది కాదు. తప్పకుండా మంచి నిర్ణయ-ంమే తీసుకుంటా" అని ధోనీ అన్నారు. తర్వాత వెంటనే ధోనీ అభిమాని ఒకరు లేచి మీరు తప్పకుండా ఆడాలి సర్! అనగానే దాని సమాధానంగా ధోనీ, 'నాకు మోకాలి నొప్పి ఉంది. దాన్ని ఎవరు బరిస్తారు' అని చెప్పారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంగణం అంతా నవ్వులతో విరిసింది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి- మే మధ్య జరగనుంది.గత సీజన్‌లో రుతురాజ్‌కు గాయం కావడం వల్ల ఎంఎస్ ధోనీ తాత్కాలికంగా సారథ్యం చేపట్టాడు. ఇప్పుడు 2026 సీజన్ కోసం నూతన నాయకత్వం వైపు సీఎస్‌కే చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందుకోసం సంజు శాంసన్‌ను తీసుకోవాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై సంజు మాత్రం ఇంకా అధికారికంగా స్పందించలేదు. రాజస్థాన్ జట్టే తనకు ప్రపంచమని ఇటీవల సంజు శాంసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

## యశ్ దయాల్ పై నిషేధం విధింపు





ఆర్సీబీ స్టార్ బౌలర్ యశ్ దయాల్‌ను ఇప్పుడు కష్టాలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించిన యశ్ దయాల్ తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు యశ్ దయాల్ కెరీర్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. యశ్ దయాల్‌పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో ఒక కీలక లీగ్ నుంచి అతడిని నిషేధించారు. యశ్ దయాల్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో అతడిని ఒక కీలక లీగ్ నుంచి నిషేధించారు. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అతడిని రాబోయే యూపీ టీ20 లీగ్ నుంచి నిషేధించింది. యశ్ దయాల్‌పై 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు రాగా.. యూపీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అతని క్రికెట్ కెరీర్ కు ప్రమాదం ఏర్పడింది.ఈ నిర్ణయం వల్ల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు యశ్ దయాల్‌ను రూ. 7 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ సీజన్‌లో అతను ఆడలేడు. యశ్ దయాళ్‌పై జైపూర్‌లోని సాంగనేర్ సదర్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఈ కేసులో రాజస్థాన్ హైకోర్టు నుంచి అతనికి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇది మైనర్‌కు సంబంధించిన కేసు కాబట్టి, అతని అరెస్టుపై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 22న జరగనుంది. కోర్టు నుండి ఉపశమనం లభించకపోవడంతో యశ్ అరెస్టుకు అవకాశాలు పెరిగాయి. వాస్తవానికి యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు రావడం ఇది రెండోసారి.గతంలో ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అలహాబాద్ హైకోర్టు యశ్ దయాల్ అరెస్టుపై స్టే విధించింది. కానీ ఇప్పుడు జైపూర్‌లో నమోదైన కొత్త కేసు యశ్ దయాల్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఇదిలా ఉండగా.. యశ్ దయాల్ ఇటీవల ఐపీఎల్ 2025ల ఆర్సీబీ తరఫున మంచి ప్రదర్శన చేసి 15 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే యశ్ దయాల్‌పై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణల కారణంగా అతని భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉంది.


## 30 కాదు... 50 శాతం పెంచుదాం..
# ఆ బాధ్యత ఎవరిది?



టాలీవుడ్‌లో నెలకొన్న సినీ కార్మికుల వేతనాల సమస్యపై చిన్న సినిమాల నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు. సినీ కార్మికుల వేతనాల పెంపు డిమాండ్ పట్ల తమ అభిప్రాయాలను వెల్లడించారు. నిర్మాతలకు సైతం పేమేంట్స్ సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో నిర్మాతలు ఎస్‌కేఎన్, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, చైతన్య రెడ్డి, శరత్ చంద్ర, ధీరజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ..' అందరూ రైట్స్ గురించి మాట్లాడుతున్నారు. మేము నిర్మాతల బాధ్యతల గురించి మాట్లాడతాం. నిర్మాతల సమస్యల గురించి చెప్పటం లేదు. నిర్మాతలకు ఎవరితో ఎప్పుడు ఎలా పని చేయాలనే ఆప్షన్ ఉండాలి. వేతనాలు యాభై శాతం పెంచుదాం.. కానీ మా సినిమాల పెట్టుబడికి తగిన బిజినెస్ ఎవరు చేస్తారు. థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? చిన్న సినిమాలకు సరైన బిజినెస్ అవటం లేదు.. అయినా రెండు వేల లోపు వేతనాలు తీసుకునే కార్మికులకు పెంచుతామన్నాం. టికెట్ రేట్ల పెంపు అనేది కేవలం పెద్ద సినిమాలకే.. అవీ ఏడాదికి పది మాత్రమే వస్తాయి. మిగిలిన 200 చిన్న సినిమాలకు టికెట్ రేట్లు వర్తించవు.. ఇండస్ట్రీ బాగుంటేనే అందరు బాగుంటారు. కానీ ఇండస్ట్రీలో నలిగిపోతున్న నిర్మాత ప క్కన ఎవరు నిలబడరు. హక్కుల గురించి మాట్లాడేవారు.. బాధ్యతల గురించి కూడా చర్చించాలి' అని అన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ..' నిర్మాతలకు కూడా రావాల్సిన పేమేంట్స్ ఉంటాయి.. కానీ కార్మికులు వేతనాలు ఏరోజు వేతనాలు ఆ రోజే ఇవ్వాలని , 30 శాతం పెంచాలంటున్నారు. ఓటీటీలు సైతం డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నాయి. నా గత సినిమాకు 250 వర్కర్స్ రావాల్సినా అంత మంది రాలేదు.. అప్పుడు ఫెడరేషన్ రెస్పాండ్ అవ్వలేదు..' అని అన్నారు. నిర్మాత చైతన్య రెడ్డి మాట్లాడుతూ..'మాకు నచ్చిన వారిని ఎందుకు మేము పెట్టుకోకూడదు.. సినీ ఎంప్లాయిస్‌కు నిర్మాతలు పని కల్పిస్తున్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో వేతనపెంపు భారమే. ప్రపంచ వ్యాప్తంగా ఏ వ్యాపారం సరిగ్గా నడవటం లేదు. పరిస్థితులకు తగ్గట్టుగా సర్దుకోవాల్సిన అవసరం ఉంది. ఏ నిర్మాతకు సినిమాల వల్ల డబ్బులు సంపాదించటం లేదు. ఎవరు హ్యాపీగా లాభాల్లో లేరు.. కేవలం సినిమా మీద ప్యాషన్‌తోనే పని చేస్తున్నాం. బాహుబలి , పుష్ప , హనుమాను లాంటి గొప్ప సినిమాలు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి వస్తున్నాయి. కానీ నిర్మాతల పరిస్థితి కూడా కార్మికులకు తెలుసు. మా పరిస్థితిని అందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం.' అని అన్నారు..

## 'వార్ 2' బికినీ సీన్ కట్?
### ఊసురుమంటున్న ఫ్యాన్స్





జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ హీరోలుగా తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ మూవీ 'వార్ 2' ఆగస్టు 14న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఇందులో హృతిక్ జోడీగా నటించారు. ఇటీవల విడుదలైన ప్రమోషనల్ క ంటెంట్‌కు అద్భుత స్పందన రావడంతో అంచనాలు మరింత పెరిగాయి. అ యితే సినిమా విడుదలకు మూడు రోజుల ముందు సోషల్ మీడియాలో ఓ వార్త చర్చనీయాంశమైం ది. కియారా అద్వానీ బికినీలో కని పించే సన్నివేశాలకు సెన్సార్ బోర్డు కత్తెర వేసిన ట్లు సమాచారం. మూడు భాషల్లో నూ యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వడానికి 9 సెకన్ల సన్నివేశాన్ని తొలగించాలని సెన్సా ర్ సభ్యులు సూచించినట్లు ప్రచారం. లేకపోతే 'ఎ' సర్టి ఫికెట్ ఇవ్వాల్సి వచ్చేదని చెబుతున్నారు. టీజర్, సాంగ్ ద్వారా ఆ సీన్స్ ఇప్పటికే వైరల్ కావడంతో తొలగించినా ఇబ్బంది ఉండదని మేకర్స్ భావించినట్లు తెలుస్తోంది.హిందీ వెర్షన్ నిడివి 2 గంటల 53 నిమిషాలు 24 సెకన్లు కాగా, తెలుగు, తమిళ వెర్షన్లు 2 గంటల 51 ని మిషాలు 44 సెకన్లుగా ఉన్నాయని సమా చారం. అంటే హిందీ కంటే తెలుగు వెర్షన్ రెండు నిమిషాల తక్కువగా ఉండనుంది.



## బిగ్ [illegible]

బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె ఓ బిగ్ ప్రాజెక్ట్ నుంచి వైదొల గినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె మరో పెద్ద సినిమాను వదులుకున్నట్లు సమాచారం. తాను నటించనప్పటికీ ఈ సినిమాలో దీపికా భాగం కావడం విశేషం. అమెరికన్ కామెడీ డ్రామా 'ది ఇంటర్న్'ను హిందీలో రీమేక్ చేయాలని ఎప్పటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీని రీమేక్ హక్కులను దీపికా తన సొంత నిర్మాణ సంస్థ 'క-ప్రొడ క్షన్స్'పై 2020లోనే సొంతం చేసుకు న్నారు. అయితే ఆ తర్వాత కొవిడ్ రావడం తో ఇది పట్టాలెక్కలేదు. తాజాగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేందు కు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రీమేక్‌ను ప్రకటించినప్పుడు ఇందులో రిషికపూర్ ప్రధానపాత్రలో తెరకెక్కనున్నట్లు వెల్లడించారు. అయితే ఆయన 2020లో మరణిం చడంతో ఆ స్థానంలో అమితాబ్ నటించనున్నట్లు తెలిపారు. ఇందులో దీపికా కీలకపాత్రలో కనిపించనున్నట్లు టీమ్ అప్పట్లో ప్రకటించింది. తాజాగా ఆమె ఈ సినిమా నుంచి వైదొలగినట్లు వార్తలు వస్తున్నాయి. అ యితే ఈ సినిమాలో దీపికా నటించనప్పటికీ తన బ్యానర్ పైనే నిర్మించనున్నట్లు సమాచారం.


## మళ్లీ రెచ్చిపోయిన
# దృశ్యం పాప
### ఎస్తర్ అనిల్ వెకేషన్ లుక్స్



ఎస్తేర్ అనిల్.. ఈ మలయాళీ ముద్దుగుమ్మ.. తొలుత చైల్డ్ ఆర్టిస్టుగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 2010లో నల్లవన్ అనే చిత్రం ద్వారా మలయాళ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. ఆ త ర్వాత మూడేళ్లకు దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించిన 'దృశ్యం' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. మలయాళంతో పాటు తమిళ, తెలుగు వెర్షన్లలో తెరకెక్కిన దృశ్యం మూవీలో నటించింది ఈ చిన్నది.

తమిళ, మలయాళ భాషల్లో పలు చిత్రాల్లో నటించిన ఈ భామ.. హీరోయిన్‌గా ఇటీవల తమిళంలో మిన్మిని అనే చిత్రం చేసింది. అటు బుల్లితెరపై 2018లో టాప్ సింగర్ అనే షోకి హోస్ట్‌గా వ్యవహరించింది. ప్రస్తుతం హీరోయిన్ లుక్‌లోకి మారిపోయిన ఈ భామ.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ.. కుర్రకారును ఆకట్టుకుం టోంది. బికినీలో అందాల ఆ రబోత చూపిస్తూ ఫ్యాన్స్‌కు నిద్రలేకుండా చేస్తోంది. కాగా, ఈ బ్యూటీ ఇన్‌స్టా ఫోటోలపై లైకులు వెల్లువెత్తుతున్నాయి.

# ముగిసిన రానా ఈడీ విచారణ



టాలీవుడ్ హీరో దగ్గుబాటి రానా ఈడీ విచారణ ముగిసింది. ఆయనను దాదాపు నాలుగు గంటల పాటు ఈడీ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా తన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను ఈడీ అధికారులకు రానా అందించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే రానా వెళ్లిపోయారు. కాగా.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానా. ఇవాళ ఈడీ విచారణకు హాజరయ్యారు. అయితే గతంలోనే హాజరు కావాల్సి ఉండగా.. తన ముందస్తు బిజీ షెడ్యూల్ కారణంగా రాలేకపోయారు. ఈడీని కాస్త సమయం కోరడంతో ఆగస్టు 11వ తేదీన ఈడీ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. దీంతో సోమవారం విచారణకు హాజరై ఈడీ అధికారులకు వివరణ ఇచ్చారు. అలాగే ఈ బుధవారం అంటే 13వ తేదీన మంచు లక్ష్మి హాజరు కావాల్సి ఉంది. ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్, హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. తమ వెర్షన్ చెప్పుకొచ్చారు. ప్రకాశ్ రాజ్‌ని 6 గంటలు విచారించగా, విజయ్ దేవరకొండని అధికారులు 4 గంటల పాటు విచారించారు.

## గ్లామర్ డోస్ పెంచేసిన
# హైదరాబాదీ బ్యూటీ



టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్లలో ఫరియా అబ్దుల్లా ఒకరు. ఫస్ట్ మూవీ నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. కేవలం కామెడీ రోల్స్ మాత్రమే కాకుండా గ్లామర్ లుక్స్ లోనూ కట్టిపడేసిందిఈ వయ్యారి భామ. సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోస్ షేర్ చేసే ఫరియా.. తాజాగా చీరలో గ్లామరస్ ఫోటోస్ పంచుకుంది. ట్రాన్స్ పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. మత్స్యకన్య వైబ్స్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే.. ఆమె లుక్ మరింత అందంగా కనిపిస్తుంది. చీరతోపాటు స్లీవ్ లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్ ను మరింత హైలెట్ చేస్తు న్నాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన ఫోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఫరియా.ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆ స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా స్క్రీన్ ప్రెజన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్ కామెడీ టైమింగ్ తో జనాల హృదయాలను గెలుచుకుంది. సినిమాలతోపాటు పలు ఓటీటీ ప్రాజెక్టులలోనూ మెరిసిం ది. ప్రస్తుతం గుర్రం పాపిరెడ్డి సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. అందం, అభినయంతో కట్టిపడేస్తోన్న ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు మాత్రం అంతగా రావడం లేదు. దీంతో నిత్యం గ్లామరస్ లుక్స్ తో పాటు ట్రెడిషనల్ డ్రెస్ లో కనిపిస్తుంది ఈ అమ్మ డు. తాజాగా ఈ ముద్దుగుమ్మ లేటేస్ట్ ఫోటోస్ వైరలవుతున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన**

**పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.**

**సంగారెడ్డి ఆగస్టు11( సమయం న్యూస్). :**పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ హామీలను గుర్తు చేస్తూ BRSV ప్రత్యేక గూగుల్ స్కానర్ పోస్టర్ విడుదల

ఈ రోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంటల తారకరామారావు గారి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ BRS విద్యార్థి విభాగం ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను రాష్ట్ర BRSV కార్యదర్శి శ్రీ రాజేష్ నాయక్ రూపొందించారు. ఎన్నికల ముందు యువతను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యూత్ డిక్లరేషన్, 420 హామీలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు నేటికి కేవలం కాగితపు ప్రకటనలగానే మిగిలిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బహిర్గతం చేయడమే ఈ ప్రచార పోస్టర్ లక్ష్యం. దాదాపు సంవత్సరం కాలం గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిన ప్రభుత్వం ఈరోజు నాటికి కూడా తన హామీలను అమలు చేయలేదని నేతలు విమర్శించారు. ఈ పోస్టర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోడ్ ద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టో, యూత్ డిక్లరేషన్, 420 హామీలు, అలాగే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చేసిన హామీల వీడియోలు అన్ని ఒకే చోట పొందుపర్చడం జరిగింది. ఈ కోడ్ ద్వారా ప్రజలు నిజాలను తెలుసుకునే వీలుంటుంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ "ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను తెరిచి, యువతను మోసం చేసిన తీరును గమనించి, తక్షణమే తమ హామీలను అమలు చేయాలి" అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని టైర్-2 పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాము- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు అందులో భాగంగా నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటలలో ఐటీ హబ్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఆ జాబితాలోకి చేరింది. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, టాస్క్ సెంటర్ల తో యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ఈ ఐటీ హబ్‌ల ప్రధాన ఉద్దేశ్యం.

## జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. సానుభూతిని వ్యక్తం




**భూపాల పల్లి ఆగస్టు11(సమయం న్యూస్) :** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజులనుండి హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు. వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు. వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు కలిగించాయన్నారు. ఆయన మృతి వ్యవసాయ శాఖకు తీరని లోటని పేర్కొంటూ వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ జిల్లా యంత్రాంగం తరపున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచండి

**రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్**

**హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ తీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలన**



**వరంగల్, ఆగస్టు11( సమయం న్యూస్)** :ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం నగరానికి చేరుకున్న ఏం డి బల్దియా పరిధి లోని హన్మకొండ వరంగల్.ప్రాంతాల్లో నిర్మాణాలు కొనసాగుతున్న పలు ఇందిరమ్మ గృహాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏం డిహన్మకొండ పరిధి లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట వరంగల్ పరిధి 33 వ డివిజన్ పరిధి లో గల ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని హౌసింగ్ ఎండి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా న్యూ శాయంపేట లో పరిశీలించే క్రమం లో హౌసింగ్ ఏం డి మాట్లాడుతూ పి ఎం ఏ వై (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) లో భాగం గా ఓ టి పి ,జియో ట్యాగింగ్ నమోదు ఆశాజనకం గా లేదని వేగం పెంచాలన్నారు. ఎస్ ఆర్ ఆర్ తోట లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పేమెంట్స్ అకౌంట్లో జమ అవుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు అందజేసి నిర్మాణం మొదలుపెట్టేలా చూడాలని ఆగస్టు 15 లోగా నిర్మించబోయే ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాలని ఆధార్ వెరిఫికేషన్ తో పాటు ఈ ఎం ఈ వై పోర్టల్ లో ఇళ్లకు సమాచారాన్ని నమోదు చేయడం తో పాటు జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అంతకు ముందు నగరానికి చేరుకున్న రాష్ట్ర హౌసింగ్ ఎండీ నీ మర్యాదపూర్వకం గా కలిసిన బల్దియా కమిషనర్ పూల మొక్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హౌసింగ్ పి డి సిద్దార్థ నాయక్ కార్పొరేటర్ మామిండ్ల రాజు డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి డి ఈ రవీందర్ తహసీల్దార్ బావు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**ఆదిలాబాద్ ఆగస్టు11( సమయం న్యూస్).:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని KGBV పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నులిపురుగులు ఎలా వ్యాపిస్తాయో డేమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు .

నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని KGBV విద్యార్థులకు మాత్రలను సోమవారం మధ్యాహ్నం వేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు , ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యాజమాన్యాలు ఈ రోజు మాత్రలు వేయడం జరుగుతుందని, పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత ,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు.

అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు వేయాలని, ఇంటికి తీసుకెళ్లరాదని అన్నారు.

జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల రీజనల్ కో ఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వామ్యం తో విజయవంతం చేయాలనీ అన్నారు.

మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు వేయాలనీ, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పై 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక పూర్తి మాత్ర నమిలి మింగాలని ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారు 18 వ తేదీన తప్పకుండా వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య శాఖాధికారి నరేందర్ రాథోడ్, rbsk, డీఈఓ శ్రీనివాస్, సాధన, తదితరులు ఉన్నారు.





## ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలి

**లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దు**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్**

**జనగాం ఆగస్టు11( సమయం న్యూస్). :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు జిల్లా లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి ని, అలాగే క్షేత్ర స్థాయి లో ఎదురయ్యే సమస్య లను సోమవారం ఎండీ పరిశీలించారు ముందుగా నిడిగొండ గ్రామం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి.... పలు విషయాలను అడిగారు

ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు, ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైన సమస్య లు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గాలంటే, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని, తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు

అనంతరం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీడీఓ, హౌసింగ్ ఏ ఈ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పైన, క్షేత్ర స్థాయి లో సమస్య లు ఏమైన ఉన్నాయా అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా.. ఇప్పటి వరకు 4560 ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని.. 1999 బెస్మెంట్ లెవల్, 274 రూఫ్ లెవల్, 166 స్లాబ్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణం అయ్యయన్నారుఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సందర్శన చేస్తూ... ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయం లో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకున్నమన్నారు అనంతరం ఎండీ మాట్లాడుతూ... హౌసింగ్ అధికారులు తహసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయము చేసుకుంటూ...ఉచితంగా ఇసుక టోకెన్ లు అందిస్తు.. పురోగతి ని సమీక్షించాలన్నారు కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణిత ధరలకే అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు మేస్త్రీలు కూడా నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకునేలా చూడాలన్నారు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారులబ్ధిదారుల ఆధార్ నెంబర్ కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు సిబ్బంది కొరత సమస్య ను ఎండీ దృష్టి కి తీసుకెళ్లగా... ప్రతీ 500 ఇళ్ళకి ఒక ఏ ఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు కలెక్టరెట్ కి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశం లో ఉన్న ఫోటో గ్యాలరీ ని సందర్శించి జిల్లా కి సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటో ల రూపంలో చక్కగా ఆరెంజ్ చేసారని అభినందించారు ఈ సమావేశం లో హౌసింగ్ పీడీ మాతృ నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఏ. ఈ లు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నాను-కేటీఆర్

- **అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు**
- **మిగులు బడ్జెట్ లో ఉండాల్సిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ఖతం పట్టించింది**
- **కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడింది**

**హైదరాబాద్ ఆగస్టు11( సమయం న్యూస్):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కే. తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కాని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించిందని మండిపడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు.

**అప్పుల్లో తెలంగాణ.. లోటు బడ్జెట్‌తో ఆందోళన**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవడంతో పాటు అప్పులు భారీగా పెరిగాయన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు 10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని తెలిపారు.

**నిధులు ఎటు పోతున్నాయి?**

అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజు అప్పు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో ఇప్పటికే 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని కేటీఆర్ తెలిపారు. వార్షిక లక్ష్యంలో ఇది 37.5 శాతం అన్న కేటీఆర్, కొత్తగా ఏ రోడ్లు వేయకుండా, ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభించకుండా, విద్యార్థులకు కనీసం మంచి భోజనమైనా పెట్టకుండా ఈ నిధులను ఏం చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో-పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

